# మీ భద్రతే మా లక్ష్యం : పోలీస్ కమిషనర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** మీ భద్రత మా లక్ష్యం మని,భద్రత ప్రమాణాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఏ ఒక్కరూ ప్రాణాలు కోల్పోకుండా సురక్షితంగా గమ్యం చేరడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్వహిస్తున్న అరైవ్ ఆలైవ్ రెండోవ విడత రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వ్యాప్తంగా వారం రోజుల పాటు నిర్వహిస్తున్న రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలలో భాగంగా ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ హెడ్ క్వాటర్స్ లోని పోలీస్ కళ్యాణ మండపంలో బుధవారం ఆటో డ్రైవర్ల అవగాహన కార్యక్రమానికి పోలీస్ కమిషనర్ హాజరై రోడ్డు భద్రత పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ..

మిగతా 2 లో...



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
ఖమ్మం
గురువారం | 26 | ఫిబ్రవరి | 2026 • పేజీలు : 5



# ప్రమాదాల నియంత్రణకు...
# రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత

- రోడ్డు భద్రతా పనులు వేగవంతంగా పూర్తి చేయాలి
- ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి చర్యలు చేపట్టాలి
- ప్రధాన జంక్షన్ ల వద్ద రోడ్లపై గో స్లో వైట్ పేయింట్, భద్రతా సూచికలు ఏర్పాటు
- రోడ్డు ప్రమాదాల నియంత్రణకు ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణకు చేపట్టిన పనులను నాణ్యతతో, వేగవంతంగా పూర్తి చేసి, స్పష్టమైన మార్పు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు.బుధవారం ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం కార్పోరేషన్ పరిధిలో జిల్లా కలెక్టర్ విస్తృతంగా పర్యటించారు. ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డాటాబేస్ ఆధారంగా జిల్లాలో గుర్తించిన ముఖ్యమైన 30 ప్రమాద ప్రాంతాలలో చేపట్టిన రోడ్డు భద్రతా పనులలో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటీ లోని వెంకటగిరి క్రాస్ రోడ్, కోదాడ క్రాస్ రోడ్, వరంగల్ క్రాస్ రోడ్డు, ఏదులాపురం జంక్షన్ ప్రాంతాలలో మున్సిపల్ చైర్మన్ పోకబత్తిని అనిత తో కలిసి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి రోడ్డు భద్రతా పనులను పరిశీలించారు.అనంతరం ఖమ్మం కార్పొరేషన్

మిగతా 2 లో...



# అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం...

## ఎమ్మెల్యే రాగమయి

### ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**సత్తుపల్లి ఫిబ్రవరి25(ప్రజాజ్యోతి) :** అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతాయని సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని రామ గోవిందపురం గ్రామపంచాయతీలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన గాయం రమేష్,భాగ్యలక్ష్మి , జక్కా సురేష్, జ్యోతి కుటుంబాలు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసుకున్నారు. ఆ సంతోషంలో సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మాట్టా రాగమయి దయానంద్ ను ఇంటి ప్రారంభోత్సవానికి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె ఇందిరమ్మ గృహాలను ప్రారంభించి,త్వరగా నిర్మించుకున్నందుకు

మిగతా 2 లో...

# డిఫాల్ట్ రైస్ మిల్లులపై క్రిమినల్ కేసుల నమోదు

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ప్రభుత్వానికి సంబంధించిన ధాన్యం కస్టమ్ మిల్లింగ్ (సిఎంఆర్)లో ఒప్పంద నిబంధనలు ఉల్లంఘించి, ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిలను చెల్లించకుండా డిఫాల్ట్ చేసిన రైస్ మిల్లులపై క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం మంగలగూడెం గ్రామంలోని శ్రీ సత్యనారాయణ సిల్కీ సార్టెక్స్ రైస్ మిల్ యాజమాన్యం 2021–22 ఖరీఫ్, 2022–23 ఖరీఫ్, రబీ, 2023–24 ఖరీఫ్ సీజన్లలో ప్రభుత్వానికి బియ్యం అందజేయడంలో విఫలమై 9.49 కోట్ల రూపాయలు అసలు బకాయి కలిగి ఉండగా, పెనాల్టీలతో కలిపి 13.84 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు మేనేజింగ్ భాగస్వామి కన్నేటి జ్యోతి, భాగస్వామి మామిడాల మానసపై ఖమ్మం రూరల్ పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 129,2026 నమోదు చేయబడిందని అన్నారు. అలాగే నేలకొండపల్లి మండలం రాయిగూడెం గ్రామంలోని వెంకటేశ్వర రైస్ మిల్ 2022–23 ఖరీఫ్, రబీ సీజన్లలో 7.59 కోట్ల అసలు బకాయి కలిగి ఉండగా,పెనాల్టీలతో కలిపి 10.88 కోట్ల వరకు డిఫాల్ట్ చేసినట్లు తెలిపారు. ఈ మిల్లు యజమాని మేకల రామారావుపై నేలకొండపల్లి పోలీస్ స్టేషన్ లో ఎఫ్.ఐ.ఆర్. నెం. 47/2026 నమోదు చేసినట్లు తెలిపారు.ప్రభుత్వ ధాన్యం,నిధుల పరిరక్షణలో రాజీ పడబోమని,డిఫాల్ట్ చేసే మిల్లర్ల పై చట్టపరమైన కఠిన చర్యలు కొనసాగుతాయని అదనపు కలెక్టర్ హెచ్చరించారు.

# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం

- ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్ -1 పరీక్షకు 17 వేల 667 మంది హాజరు
- విద్యార్థులు ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలి
- గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్ష మొదటి రోజు ప్రశాంతంగా జరిగినట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్,గాంధీచౌక్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన

మిగతా 2 లో...

# అభివృద్ధి,సంక్షేమ పథకాలు కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యం.



(మొదటి పేజీ తరువాయి...)

ఆ దంపతులకు అభినందనలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పాలన ఏర్పడిన నాటి నుంచి,ప్రజలకు ఎన్నో సంక్షేమ అభివృద్ధి పథకాలు అందుతున్నాయని, నిరుపేదల అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలన ప్రజలకు అందిస్తున్నందుకు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, రెవిన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో, సర్పంచ్ మౌనిక నరేంద్ర రెడ్డి,తోట రాజేష్,రామ గోవిందపురం గ్రామ నాయకులు, కార్యకర్తలు, మహిళలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం



(మొదటి పేజీ తరువాయి...)

ఇంటర్మీడియట్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసి, పరీక్ష జరుగుతున్న తీరు, పరీక్షా కేంద్రం నిర్వహణ విధానం, ప్రశ్నపత్రాల భద్రత, హాల్ టికెట్ల పరిశీలన ప్రక్రియలను ప్రత్యేకంగా పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ మాట్లాడుతూ జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు ప్రశాంతంగా నిర్వహిస్తూ, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని అన్నారు. ఎండ తీవ్రత దృష్ట్యా విద్యార్థులకు చల్లని త్రాగునీరు సరఫరా చేయాలని, పరీక్ష కేంద్రానికి వచ్చే ప్రతి విద్యార్థిని క్షుణ్ణంగా తనిఖీ చేసి లోపలికి అనుమతించాలని తెలిపారు.పరీక్షా గదుల్లో వెలుతురు,తాగునీరు, టాయిలెట్ నిర్వహణ సక్రమంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. మొబైల్ ఫోన్లు,ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు కేంద్రంలోకి అనుమతించరాదని స్పష్టం చేశారు. సీసీ కెమెరాల పర్యవేక్షణ సక్రమంగా కొనసాగాలని సూచించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని జిల్లా కలెక్టర్ ధైర్యం చెప్పారు. పరీక్ష సిబ్బంది తమ విధులను నిబద్ధతతో,భాధ్యతగా నిర్వహించాలని, ఎలాంటి ఫిర్యాదులు వచ్చినా వెంటనే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం ద్వితీయ భాష పేపర్-1 పరీక్షకు జనరల్,ఒకేషనల్ కలిపి 18 వేల 258 మంది హాజరు కావాల్సి ఉండగా, పరీక్షకు 17 వేల 667 మంది హాజరు కాగా, 591 మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని,ఎక్కడా మాల్ ప్రాక్టీస్ నమోదు కాలేదని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని కలెక్టర్ వెల్లడించారు.జిల్లా కలెక్టర్ పరీక్షా కేంద్రం తనిఖీ సమయంలో జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు,సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రమాదాల నియంత్రణకు రోడ్డు సేఫ్టీ అందరి బాధ్యత

(మొదటి పేజీ తరువాయి...)



పరిధిలోని బైపాస్ రోడ్డు, కొత్త బస్టాండ్, ఎన్టీఆర్ సర్కిల్, బల్లేపల్లి సెంటర్, రఘునాథపాలెం ఆపిల్ సర్కిల్ ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి రోడ్డు భద్రతా పురోగతి పనులను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూరోడ్డు భద్రత కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి బాధ్యత అని స్పష్టం చేశారు. ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటించడం ద్వారా అనేక ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు.జిల్లాలో ప్రమాదాలకు గురయ్యే అవకాశమున్న 30 బ్లాక్ స్పాట్స్ ను శాస్త్రీయంగా గుర్తించి, అక్కడ స్పీడ్ కంట్రోల్ చర్యలు చేపట్టామని తెలిపారు. రంబుల్ స్ట్రిప్స్, సైన్ బోర్డులు, జీబ్రా క్రాసింగ్ లు, పాదచారుల మార్గాలు, రోడ్ స్టడ్స్, క్యాట్ ఐస్, సోలార్ బ్లింకర్స్, క్రాష్ బారియర్స్, థర్మోప్లాస్టిక్ లైన్ మార్కింగ్ వంటి భద్రతా చర్యలను సమగ్రంగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.ప్రధాన జంక్షన్ల వద్ద రోడ్డుపై "గో స్లో" వైట్ పేయింట్ వేయడం,స్కూల్ జోన్ ల వద్ద ప్రత్యేక హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం, స్పీడ్ బ్రేకర్లు సరిగ్గా నిర్మించడం వంటి చర్యలు ప్రజల్లో అప్రమత్తత పెంచుతాయని తెలిపారు. ఇంటిగ్రేటెడ్ రోడ్డు యాక్సిడెంట్ డిటెక్షన్ సెంటర్ (ఐఆర్ఏడి)డేటాను సమీక్షించి,ప్రమాదాల ప్రధాన కారణాలను విశ్లేషించి చర్యలు తీసుకోవాలని అన్నారు. రాబోయే 15 రోజుల్లోనే మార్పు కనిపించేలా అధికారులు పనిచేయాలన్నారు. పనులు పూర్తి చేయడమే కాదు, నాణ్యతను కూడా నిర్ధారించాలని కలెక్టర్ స్పష్టం చేశారు.నగర పరిధిలో నూతన రహదారుల నిర్మాణంలో డ్రైనేజీ వ్యవస్థను తప్పనిసరిగా కల్పించాలని, అవసరమైన ప్రాంతాలలో ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని,వర్షాకాలంలో రోడ్లు దెబ్బతినకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి, నూతన పాలకవర్గం, అధికారులు సమన్వయంతో పనిచేస్తే మున్సిపాలిటీని ఆదర్శంగా తీర్చిదిద్దవచ్చని కలెక్టర్ తెలిపారు.రోడ్డు ప్రమాదం జరిగాక స్పందించడం కంటే, ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం అత్యంత ముఖ్యమైనది అన్నారు. అధిక వేగం, నిర్లక్ష్య డ్రైవింగ్, ట్రాఫిక్ నియమాలను పట్టించుకోకపోవడం, యువత స్పీడ్ పై నియంత్రణ ఉండకపోవడం వలన డ్రైవింగ్ సమయంలో ప్రమాదాలు జరుగుతున్నాయని వివరించారు.రోడ్డు భద్రత ప్రభుత్వ చర్యలతో పాటు ప్రజల సహకారం తో ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రంలో ఆర్ అండ్ బి ఎస్.ఈ. యాకోబ్, పబ్లిక్ హెల్త్ ఇ ఇ రంజిత్, నేషనల్ హైవే పిడి దివ్య, ఈఈ యుగంధర్,ఎదులాపురం మున్సిపల్ కమీషనర్ మున్వర్ అలీ, ఖమ్మం నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్ కుమార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రతే మా లక్ష్యం

(మొదటి పేజీ తరువాయి...)

రోడ్డు భద్రత నియమాలపైన అవగాహన లోపం వల్ల రోడ్డు ప్రమాదాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయన్నారు.నిర్ణీత వేగ పరిమితిని పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించవచ్చని అన్నారు. నిర్లక్ష్య డ్రైవింగ్, అతివేగం, మద్యం సేవించి వాహనం నడపడం, హెల్మెట్, సీట్ బెల్ట్ వినియోగం లేకపోవడం, ఓవర్ టేక్ వంటి కారణాల వల్ల ప్ర మాదాలు జరుగుతున్నాయని తెలిపారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటిస్తేనే ప్రమాదాలను తగ్గించవచ్చని అన్నారు. మొబైల్ ఫోన్ ఉపయోగిస్తూ వాహనం నడపడం ప్రమాదకరమన్నారు.సురక్షిత ప్రయాణం – సంతోషకర గమ్యం అనే లక్ష్యంతో అందరూ కలిసి పని చేయాలని ఈ సంద ర్భంగా పిలుపునిచ్చారు.జిల్లాలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల గణాంకాలను పరిశీలిస్తే, ఎక్కువ శాతం ప్రమాదాలు మానవ నిర్లక్ష్యం వల్లే జరుగుతున్నాయని తెలిపారు.అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గ్రామాలు, పట్టణాలు, మండల కేంద్రాలు, జాతీయ రహదారులు,ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి అక్కడ ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. పాఠశాలలు, కళాశాలలు, బస్టాండ్లు, ఆసుపత్రులు, పరిశ్రమలు, మార్కెట్




ప్రాంతాలు,దేవాలయాలు,ప్రార్థనా మందిరాలు,ఫంక్షన్ హాళ్లు వంటి చోట్ల ప్రజలను నేరుగా కలుసుకుని అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. రోడ్డు భద్రత అనేది పోలీసుల ఒక్కరి బాధ్యత కాదని, సమాజం మొత్తంగా ముందుకు వస్తేనే ప్రమాదాలను తగ్గించగలమని అన్నారు. 'అరైవ్ అలైవ్' ఒక ఉద్యమంగా మారాలి ఈ కార్యక్రమాన్ని కేవలం ఒక అవగాహన కార్యక్రమంగా కాకుండా, ప్రజా ఉద్యమంగా మార్చాలన్నదే పోలీస్ శాఖ లక్ష్యమని స్పష్టం చేశారు. ప్రతి వ్యక్తి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ,ఇతరులను కూడా ప్రోత్సహిస్తేనే నిజమైన మార్పు సాధ్యమవుతుందని అన్నారు.కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్ సత్యనారాయణ,అప్పలనాయుడు, ఎస్సై లు పాల్గొన్నారు.

# ఉప్పు నాగమణి కౌన్సిలర్ కు ఘన సన్మానం

- ఐఎన్టీయూసీ క్రాంతి కుమార్



**సత్తుపల్లి ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి)** సత్తుపల్లి పట్టణం ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల్లో సత్తుపల్లి 13 వ వార్డ్ మున్సిపల్ కౌన్సిలర్ గా ఎన్నికైన ఉప్పు నాగమణి హనుమంతరావు ను సింగరేణి ఐఎన్టీయూసీ యూనియన్ నాయకులు పోగుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘనంగా శాలువలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన ఐఎన్టీయూసీ జాయింట్ జనరల్ సెక్రటరీ తీగల క్రాంతి కుమార్ ఐఎన్టీయూసీ నాయకులు. ఈ సందర్భంగా తీగల క్రాంతి కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మరియు స్థానిక శాసనసభ్యులు మట్ట రాగమయి దయానంద్ రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ సహకారాలతో 13 వ వార్డులో ఉన్న పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి ప్రభుత్వం అందించే అన్ని సంక్షేమ పథకాలను వర్తింపజేసి ప్రజాక్షేత్రంలో మంచి పేరు ప్రఖ్యాతలు సాధించి వార్డు అభివృద్ధిలో , నియోజకవర్గ అభివృద్ధిలో తోడ్పడాలని తెలియజేశారు. అదేవిధంగా వార్డు అభివృద్ధిలో , నియోజకవర్గం అభివృద్ధి లో ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ నాయకత్వంలో సింగరేణి ఐఎన్టియుసి యూనియన్ పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో షేక్ ఫర్హీన్ బాజీ ,మాజీ వార్డ్ కౌన్సిలర్, కొమ్మేపల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు , ఐఎన్టీయూసీ నాయకులు , కార్యకర్తలు,ఉద్యోగులు పాల్గొన్నారు.

# భూదాన భూములపై అక్రమ అక్రమణాలకు పాల్పడిన నిందితులు అరెస్ట్ : హవేలీ ఇన్స్పెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** బుధవారం ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్ స్పెక్టర్, ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగుమట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్,ప్రభుత్వ భూములపై అక్రమ ఆక్రమణలకు పాల్పడిన క్రింది నిందితులను అరెస్టు చేయడం జరిగింది. నిందితులు తల్లూరి కృష్ణ నివాసం వినోబా నవోదయ కాలనీ,ఈనాడు కార్యాలయం సమీపంలో, ఖమ్మం. మంకిడి లింగ రాజు @ లింగయ్య నివాసం: వినోభా నవోదయ కాలనీ, వెలుగుమట్ల,ఖమ్మం ముడిగ రాములు నివాసం:ములగూడెం గ్రామం, ఖమ్మం అర్బన్ మండలం.పై నిందితులు గ్యాంగ్ గా ఏర్పడి, తాము ఒపీడీర్ భూదాన్ కమిటీ సభ్యులమని తప్పుడు ప్రచారం చేసి,అమాయక ప్రజలను ప్రేరేపించి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పి ఒక్కొక్కరి వద్ద రూ. 40,000 నుండి రూ.1,00,000 వరకు వసూలు చేశారు.తదనంతరం భూదాన్ భూములు, ప్రభుత్వ భూములు మరియు ప్రైవేట్ పట్టా భూములను అక్రమంగా ఆక్రమించి షెడ్లు నిర్మించారు. ఆ భూములను మరికొంతమంది అమాయకులకు అమ్మకానికి చూపించి మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది బాధితులు మోసపోయారు.అలాగే 07.02.2026 నాడు, నిందితులు మరియు ఇతర భూదాన్ కాలనీ సభ్యులు వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని కంపార్ట్ మెంట్ నెం. 40 అటవీ భూమిలోకి అక్రమంగా ప్రవేశించి, అటవీ శాఖ అధికారులు సరిహద్దు చైన్ లింక్ ఫెన్సింగ్ పనులు నిర్వహిస్తున్న సమయంలో వారి విధి నిర్వహణకు అడ్డంకులు కల్పించి,వారిపై దాడి చేశారు.నిందితులు గృహ స్థలాలు ఇస్తామని చెప్పి అమాయక ప్రజల నుండి లక్షల రూపాయలు వసూలు చేసి మోసం చేసినట్లు తేలింది. ఇట్టి కేసులలో దర్యాప్తు కొనసాగుతోంది.ఈ కేసులో ఎవరైనా బాధితులు మోస పోయినట్లాయితే ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

# ప్రజల భద్రతకు అత్యంత ప్రాధాన్యత

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- ఫుట్‌పాత్ లు వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను పరిశీలించిన జిల్లా కలెక్టర్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ,నగరంలో ఆధునిక మౌళిక వసతులతో పాటు ప్రజలకు నడకలో సౌకర్యం, భద్రత కల్పించే విధంగా ఫుట్ పాత్ ల నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనుల పురోగతిని బుధవారం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య తో కలిసి జిల్లా కలెక్టర్ తనిఖీలు చేశారు. నగరంలోని 2వ డివిజన్ బల్లేపల్లి పరిసర ప్రాంతంలో నిర్మిస్తున్న ఫుట్ పాత్ పనులను, టైల్స్ డిజైన్ అకృతులను కలెక్టర్ పరిశీలించారు. ఫుట్‌పాత్ నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఫుట్‌పాత్‌లు ప్రజలకు సౌకర్యవంతంగా,భద్రతతో ఉండేలా నిర్మించాలని, చిన్న పిల్లలు, వికలాంగులు, వృద్ధులు సైతం ఎలాంటి ఇబ్బంది లేకుండా నడిచే విధంగా పనులు చేపట్టాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ నగరంలో ముఖ్యమైన ప్రాంతాలలో ఫుట్‌పాత్‌ల నిర్మాణానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఫుట్‌పాత్‌ల నడక ద్వారా ప్రజల రోడ్డు భద్రతకు, ఆరోగ్యానికి అత్యంత కీలకమని అన్నారు.విద్యార్థులు, ప్రజలు నడుచుకుంటూ వెళ్లే పరిస్థితులు, పిల్లలు, వృద్ధులు, వికలాంగులు ఎదుర్కొనే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఫుట్‌పాత్‌లు అత్యంత నాణ్యతతో,సౌకర్యవంతంగా నిర్మించాల్సిన అవసరం ఉందన్నారు. ఎక్కడా నాణ్యతలో రాజీ పడకుండా పనులు జరగాలని అధికారులను ఆదేశించారు.నగరంలో తొలిసారిగా వినూత్నంగా టైల్స్‌తో ఫుట్‌పాత్‌లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. మంచి అకృతితో ఉపయోగించడం వలన ఆకర్షణీయంగా ఉండటమే కాకుండా వర్షం, ఎండ వంటి వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా, దీర్ఘకాలికంగా నిలిచి ఉండేవిధంగా ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.దివ్యాంగులు, వృద్ధులు సులభంగా నడిచేలా స్లోప్‌లు, ఎడ్జ్‌లు సరిగ్గా రూపకల్పన చేయాలని, ప్రజలకు వెలుతురు వలన ఏలాంటి ఇబ్బందులు కలగకుండా, రాత్రి వేళ అసౌకర్యం లేకుండా లైటింగ్ పోల్స్ ఏర్పాటు చేయాలన్నారు.నగరం అంతా ఒకే విధమైన డిజైన్‌తో గ్రానైట్ ఫుట్‌పాత్‌లు ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు కలెక్టర్ సూచించారు.నగరంలో ఫుట్‌పాత్‌ల అభివృద్ధి వల్ల ప్రజలు నడక వైపు మొగ్గు చూపుతారని, దీని ద్వారా శారీరక ఆరోగ్యం మెరుగుపడుతుందని కలెక్టర్ తెలిపారు.జరుగుతున్న నిర్మాణ అభివృద్ధి పనుల అమలులో ఎక్కడా నిర్లక్ష్యం చోటు చేసుకోకుండా పూర్తి బాధ్యతతో పర్యవేక్షణ చేస్తూ పనులు పూర్తిచేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మల్లీదు వెంకటేశ్వర్లు,పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్,మునిసిపల్ ఇఇ కృష్ణలాల్,మునిసిపల్ కార్పొరేషన్ సహాయ కమీషనర్ అనిల్ కుమార్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ఎంఎంఎస్ కి ఎంపికైన పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థి

- దునుకు ఆకాష్ నాగరామ్ సాయి



**మధిర ప్రజా జ్యోతి:** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఎనిమిదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు గత నవంబర్లో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ ప్రతిభా పరీక్ష నందు పీఎం శ్రీ జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థి దునుకు ఆకాష్ నాగరామ్ సాయి సత్తా చాటి జాతీయస్థాయి ఉపకార వేతనానికి అర్హత సాధించాడని హెచ్ఎం తోట నరసింహారావు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్తులు, ఏఏపిసిచైర్మన్ శ్రీమతి వేమిరెడ్డి నాగలక్ష్మి, కౌన్సిలర్లు పిల్లి సునీత, వేమిరెడ్డి లక్ష్మి తులసి , శీలం నర్సిరెడ్డి అభినందించారు. ఎన్ఎంఎంఎస్ పరీక్షకు ప్రత్యేకంగా శిక్షణనిచ్చిన బి. జ్ఞానేశ్వరాచారి, కే. ఆదాము ,పి . కిషోర్ లను హెచ్ఎం మరియు గ్రామ పెద్దలు అభినందించారు.

## కాకర్లపల్లి పాఠశాలలో ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షల్లో 11 మంది విద్యార్థులు ఎంపిక

- జిల్లాలో ప్రథమ స్థానంలో నిలవడం గొప్ప విషయం ఎంఈఓ





**సత్తుపల్లి ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి ):** ఇటీవల నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్ష ఫలితాల్లో మండల పరిధిలోని కాకర్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 11మంది విద్యార్థులు ఎంపిక కావటం, ఖమ్మం జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలవడం ఎంతో గర్వించదగ్గ విషయము అని,సత్తుపల్లి ఎంఈఓ నక్కా రాజేశ్వరరావు అన్నారు. ఈ విధంగా విజయాన్ని సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఇంత విజయాన్ని చేకూర్చిన సత్యనారాయణ,మురళి, రమేష్ లను కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ప్రైమరీ స్థాయిలో లో చక్కటి బేసిక్స్ అందించి,ఎంత అత్యుత్తమ విజయం సాధించటం గొప్ప విషయం అని, ఉపాధ్యాయులు కృషి ఎంతగానో ఉంటేనే,ఇంత విజయం సాధించవచ్చు అని అందరిని అభినందించారు.

## మహిళలపై దాడులు అరికట్టాలి

- దోషులను వెంటనే అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలి
- బాధిత కుటుంబానికి ప్రభుత్వం ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలి




**సత్తుపల్లి ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లిలో ఐద్వా ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ లో జరిగిన దాడిని నిరసిస్తూ ప్ల కార్డ్స్ ప్రదర్శిస్తూ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి జాజిరి జ్యోతి అధ్యక్షత వహించారు .ఈ కార్యక్రమంలో సత్తుపల్లి డివిజన్ సెక్రెటరీ తన్నీరు కృష్ణవేణి మాట్లాడుతూ నాగర్ కర్నూలు జిల్లా కొమ్మర మల్లన్న జాతరలో దర్శనానికి వెళ్లిన రజక కుటుంబం పై దాడి చేసి పసి కందును కాళ్లతో తన్ని నేలకేసి కొట్టి చిన్నారి మరణానికి కారణమైన దోషులను కఠినంగా శిక్షించాలి కులమత ద్వేషాలు వర్ణ విపక్ష లింగ వివక్ష తొలగించడానికి ప్రయత్నం చేయాల్సిన ప్రభుత్వం అది మరచింది. ముఖ్యమంత్రి సొంత జిల్లాలో ఇంత దారుణం జరిగితే ప్రభుత్వం స్పందించకపోవడం సిగ్గుచేటని అక్కడి స్థానిక నాయకులు గానీ పోలీసులు కానీ స్పందించకపోవడం శోచనీయమని,ఈ దారుణాన్ని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం తీవ్రంగా ఖండిస్తూ బాధిత కుటుంబానికి ప్రభుత్వం వెంటనే స్పందించి, ఎక్స్గ్రేషియా ప్రకటించి ఆదుకోవాలని దోషులను ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా కఠిన శిక్షను విధించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఐద్వా రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం కరుణ, డివిజన్ కమిటీ సభ్యులు రాణి రుద్రమ, పుష్పవల్లి, నాగమణి, కృష్ణవేణి విద్యార్థులు శశి తేజ, తేజ స్విని, రూప శ్రీ ,నందిని ,రోహిత, దుర్గ భవాని, రహేన ,రోషిత్ దీవెన, స్ఫూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ చంద్రకళని సన్మానించిన : ఏఎంసీ చైర్మన్ గంగారావు



**ఖమ్మం వైరా ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** వైరా మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ దంపతులను ఏఎంసీ చైర్మన్ బొల్ల గంగారావు బుధవారం ఆమె కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. తొలుత గంగారావు చైర్ పర్సన్ కి మిఠాయిలు అందించారు. శాలువాతో సత్కరించిన. అనంతరం మాట్లాడుతు, వైరాభివృద్ధిలో పరుగులు పెట్టే విధంగా కృషి చేయాలని కోరారు. ప్రతిగా చైర్పర్సన్ స్పందిస్తూ వైరా రూపాన్ని మార్చేస్తానని మోడరన్ పట్టణంగా తీర్చిదిద్దటమే తమ దేయమని అన్నారు ఈ కార్యక్రమంలో నారపనేని పల్లి సర్పంచ్ శిలం చంద్రశేఖర్ రెడ్డి, వైరా నియోజకవర్గ యూత్ మాజీ అధ్యక్షుడు పమ్మి అశోక్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఐవి. నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు వీరం శెట్టి సీతారాములు, సీతారాములు, రహీం తదితరులు పాల్గొన్నారు.

## ఫుట్ పాత్ వ్యాపారులకు... లయన్స్ క్లబ్ చేయూత

- గొడుగులు అందజేత



**సత్తుపల్లి ఫిబ్రవరి25(ప్రజా జ్యోతి ):** సత్తుపల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం రోడ్ల వెంట గల చిరు వ్యాపారులకు నిలువనీడ కల్పించే కార్యక్రమమం చేపట్టారు. ఇందులో భాగంగా గొడుగులు అందజేశారు. ఈ విధంగా ఉత్పత్తి వ్యాపారులకు చేయూతగా ఉండటంతో పలువురు లైన్స్ క్లబ్ ను అభినందించారు. ఈకార్యక్రమంలో లయన్స్ క్లబ్స్ అభివృద్ధి, విస్తరణ విభాగం (జీఈటి ) భాద్యులు మందపాటి ప్రభాకర్ రెడ్డి, సత్తుపల్లి జోన్ చైర్మన్ రమేష్, సత్తుపల్లి క్లబ్ అధ్యక్షులుగో గడరమేష్,జంగాసత్యనారాయణ, లయన్స్ క్లబ్ మేధా భాద్యులు పసుపులేటి నాగేశ్వరరావు, మిద్దెశ్రీను, షేక్ ఇబ్రహీం వలి పాల్గొన్నారు.

## ఫిబ్రవరి 27న దిశ సమావేశం నిర్వహణ

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** ఫిబ్రవరి 27న శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు కేంద్ర ప్రభు త్వ పథకాలపై జిల్లా అభివృద్ధి, సమన్వయ, పర్యవేక్షణ కమిటీ (దిశ) సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఫిబ్రవరి 27న జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో దిశ కమిటీ చైర్మన్,పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాం రెడ్డి అధ్యక్షతన నిర్వహించు దిశ సమావేశానికి గౌరవ సభ్యు లు అందరూ హాజరు కావాలని,సంబంధిత శాఖల జిల్లా అధికారులు పూర్తి సమాచారంతో సకాలంలో హాజరు కావాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ పేదల పక్షపాతి

- జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం పత్రికా సమావేశం తీవ్ర స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ పై మండిపడ్డ కాంగ్రెస్ నాయకులు





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

భూదాన్ భూములపై ప్రతిపక్షలు చేస్తున్న ప్రచారంపై తీవ్ర స్థాయిలో మండిపడ్డా రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,జిల్లా కాంగ్రెస్ కమిటీ మాజీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, మేయర్ పునుకొల్లు నీరజ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్ లు ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవ రెడ్డి భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ వెలుగుమట్ల భూదాన్ భూములపై ప్రతి పక్షాలు చేస్తున్న ప్రచారం పై తీవ్ర స్థాయిల మండిపడ్డారు.అక్కడ నిజంగా పేదలు ఉంటే ప్రభుత్వం న్యాయం చేస్తుందని ఆయన అన్నారు..తుమ్మల నాగేశ్వరరావు రాజకీయ జీవితంలో ఎక్కడైనా భూమి కబ్జా చేశారా అని బి ఆర్ ఎస్ నాయకుల ను ప్రశ్నించారు. ఇప్పుడు భూదాన్ భూములను ప్రభుత్వ పరంగా వినియోగిస్తుంది తప్ప ఏ ప్రయివేటు కంపెనీలకో ఒప్ప చెప్పడానికి కాదన్నారు.గత బి.ఆర్ .ఎస్ ప్రభుత్వం లో భూదాన్ భూముల ఆక్రమణ దారులను కాళీ చేయించడానికి ప్రయత్నం జరిగిందని.కోర్టు రెవెన్యూ అధికారులకు కాళీ చేయించే హక్కు లేదని తీర్పు ఇచ్చిందని ఆయన చెప్పా రు. ఇప్పుడు సీసీఎల్ఏ వారు కోర్టు ఉత్తర్వులు ప్రకారం ఖాళీ చేయించారని ఆయన తెలిపారు.గతంలో అక్కడ నిర్మాణం చేసుకున్న ఓ పది మంది కోర్టుకు వెళ్ళినప్పుడు స్టే ఇచ్చిందని మిగతా వారికి ఇవ్వలేదని ఆయన అన్నారు. కొంతమంది వ్యక్తులు దళారీలుగా మారి డబ్బులు తీసుకుని గుడిసెలు వేయించారని ఆయన మండిపడ్డారు. కోర్టు స్టే ఇచ్చిన 10 ఇళ్లను వదిలేసి మిగతా అక్రమనదారులను కాళీ చేయించడం జరిగిందని ఆయన చెప్పారు. భూదాన్ భూమి పంచాయతీ ఇప్పటిది కాదని గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం నుంచి ఉందన్నారు.గత ప్రభుత్వం లో ఉన్న మంత్రి కూడా కాళీ చేయించే ప్రయత్నం చేసింది వాస్తవం కాదా అని ఆయన ప్రశ్నించారు. బి ఆర్ ఎస్ నాయకులు వాస్తవాలు తెలుసుకోకుండా రాజకీయం చేస్తున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తంచేశారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మీద బి ఆర్ ఎస్ నాయకులు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని వాటిని పట్టించుకోవాల్సిన అవసరం తమకు లేదన్నారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం లో జరిగిన ప్రక్రియనే ఇప్పుడు జరుగుతుందన్నారు.ఖమ్మం నియోజకవర్గనికి సంబంధించిన వారు అక్కడ 40 మంది కూడా లేరన్నారు.నిజమైన పేదలను గుర్తించి వారికి తప్పకుండా న్యాయం చేస్తామని ఆయన తెలిపారు..భూదాన్ భూములకు వ్యవహారానికి సంబంధించి కేటీర్ వస్తున్నారని బి ఆర్ ఎస్ నాయకులు చెప్తున్నారని, చెప్పే నాయకుల మాటలు విని కేటీర్ వస్తే అబాసుపాలు అవుతారని ఆయన అన్నారు.అనంతరం వెలుగుమట్ల భూములలో నివాసం కోల్పోయిన సుమారు 30 కుటుంబాల పేదలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ కు వచ్చి నిజమైన నిరుపేదలకు ప్రభుత్వం తరపున లబ్ధి చేకూర్చాలని వినతి పత్రం అందజేసినారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు ఖమ్మం నగర డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహారముక్తార్ ,ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,ఓబీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు పుచ్చలకాయల వీరభద్రం,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దోబ్బల సౌజన్య, తదితరులు పాల్గొన్నారు.

## 21 వ వార్డు కౌన్సిలర్ మందపాటికి ఘన సత్కారం



**సత్తుపల్లి ఫిబ్రవరి 25(ప్రజా జ్యోతి ):** ఇటీవల జరిగిన సత్తుపల్లి మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపున 21వ వార్డు కౌన్సిలర్ గా గెలుపొందిన కే.పీ.ఆర్ స్కూల్ కరెస్పాండెంట్ మందపాటి ప్రభాకర్ రెడ్డిని బుధవారం సత్తుపల్లి పట్ టణంలోని ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాల వారు ఘనంగా సత్కరించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో లయన్స్ క్లబ్స్ అభివృద్ధి, విస్తరణకు పాటుపడు తున్న ప్రభాకర్ రెడ్డి సేవలను అభినందించారు. కార్యక్రమం లో పసుపులేటి నాగేశ్వరరావు, చీకటి శ్రీనివాసరావు,పులి శ్రీనివాసరావు,ఏదుళ్ల మురళి కృష్ణ,పాలకొల్లు శ్రీనివాసరావు, వంశీకృష్ణ , కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రలను సందర్శించిన చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్



**కల్లూరు ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** కల్లూరు మున్సిపాలిటీలో 20 వార్డుల సమస్యలను చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్ వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి రెండో వార్డులో పర్యటించారు. పర్యటనలో భాగంగా కౌన్సిలర్ల బీరవల్లి మాధవ్ ఆధ్వర్యంలో బుధవారం మున్సిపాలిటీ 2వ వార్డ్ 16వ వార్డు, 17వ వార్డు డ్రైనేజీలు, సిసి రోడ్ల అభివృద్ధి వసతులపై పుర వీధులు పర్యటించారు. అనంతరం కల్లూరు సెక్టార్ లోని 10, 12, అంగన్వాడి కేంద్రాలను సందర్శించారు. అంగన్వాడి కేంద్రంలో అందుతున్న సేవలను సమీక్షించారు. అంగన్వాడి కేంద్రాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించాలని సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ ఉబ్బన రాంబాబు, కనపర్తి శ్యామల రాజ్ కుమార్, అంగన్వాడీ టీచర్స్ డి. రాజకుమారి జి.సావిత్రి, సిబ్బంది, మున్సిపాలిటీ వార్డ్ ఆఫీసర్ సరోజినీ, బాబు గౌడ్, కాంగ్రెస్ నాయకులు దామాల రాజు జి. భాస్కర్ రెడ్డి, ఉబ్బన దేవదాసు వెంకటరత్నం, వేము దినకర్, మేకల రవి మేకల ప్రసాద్, మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదవ రోజు శిక్షణా తరగతులకు విచ్చేసిన మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి

- మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డిని కలిసిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న సంఘటన్ శ్రీజన్ అభియాన్ తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుల శిక్షణా తరగతుల ఐదవరోజున సివిల్ సప్లయ్ అవలంభిస్తున్న విధానంపై, రైతు రుణ మాఫీ,సన్నవడ్లకు 500 రూపాయల బోనస్, గత ప్రభుత్వం అటకెక్కించిన రైతులకు రాయితీపై వ్యవసాయ పనిముట్ల పథకం పునరుద్ధరణ,ప్రజాపాలన గావిస్తున్న ప్రభుత్వ పథకాలపై సవివరంగా వివరించారని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ తెలియజేశారు.ఈ కార్యక్రమంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దేవి ప్రసన్న,సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షులు దీపక్ జాన్,ఖమ్మం నగర కాంగ్రెస్ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి,ఇతర జిల్లా అధ్యక్షులు,సిటీ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పాల్గొన్నారు.

## ఢిల్లీ లో రెండోవ రోజు శాంతియుత నిరసన కార్యక్రమంలో జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** ఉదయ్ భాను ఛిబ్ గారిని బీజేపీ కేంద్ర ప్రభుత్వం కుట్ర పూరితంగా అక్రమంగా అరెస్ట్ చేసిందని ఆరోపిస్తూ, ఈ చర్యను తీవ్రంగా ఖండిస్తూ ఢిల్లీలోని యువజన కాంగ్రెస్ జాతీయ కార్యాలయం వద్ద శాంతియుత నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ నిరసన కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు జక్కిడి శివ చరణ్ రెడ్డి గారు మరియు ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వేజండ్ల సాయి కుమార్ తో పాటు తెలంగాణ రాష్ట్ర సెక్రటరీ జెర్రిపోతుల అంజనీ, ఖమ్మం యూత్ కాంగ్రెస్ నాయకులు దేవరకొండ రాజీవ్ గాంధీ మరియు నాయకులు హాజరై సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా వేజండ్ల సాయి మాట్లాడుతూ ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని ప్రతిపక్ష స్వరాలను అణచివేయడం సరైన విధానం కాదని పేర్కొన్నారు, అక్రమ అరెస్టులను వెంటనే విరమించుకొని ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నిరసన కార్యక్రమం శాంతియుతంగా కొనసాగగా, పెద్ద సంఖ్యలో యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎన్ ఎంఎంఎస్ ఫలితాలలో సత్తా చాటిన మాటూరు చిన్నారులు

- వేముల నరసింహారావు పూల జశ్వంత్



**మధిర ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదివే విద్యార్థులకు గత నవంబర్ లో నిర్వహించిన ఎన్.ఎం.ఎం.ఎస్ ప్రతిభా పరీక్ష నందు మాటూరు ఉన్నత పాఠశాలకు చెందిన వేముల నరసింహారావు, పూల జస్వంత్ లు ఉపకార వేతనాలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెరుపల్లి శ్రీహరి తెలిపారు. ప్రొవిజినల్ గా ఎంపికైన విద్యార్థులు తదుపరి సెలక్షన్లో కూడా ఉన్నట్లయితే ప్రతి సంవత్సరం 12వేల రూపాయలు చొప్పున నాలుగు సంవత్సరాల పాటు అందుతాయని తెలిపారు. 8వ తరగతి విద్యార్థులకు ప్రతి సంవత్సరం ప్రత్యేక శిక్షణ అందిస్తూ ఎన్.ఎం.ఎం.ఎస్ ఉపకార వేతనాలకు ఎంపిక అయ్యేలా కృషి చేస్తున్న పాఠశాల గణిత ఉపాధ్యాయులు మేడేపల్లి శ్రీనివాసరావు, భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని చౌడవరపు సునీతలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## ప్రశాంతంగా పరీక్షలు

**నేలకొండపల్లి, ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి :** మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ పరీక్షలు బుధవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని రెండు కేంద్రాలలో మొత్తం 530 మంది విద్యార్థులకు గాను 521 మంది హాజరయ్యారు. అనంత నగర్ గురుకుల పాఠశాల కేంద్రంలో 330 మందికి 324



మంది ప్రభుత్వ జూనియర్ కళాశాల కేంద్రంలో 200 మందికి 197 మంది విద్యార్థులు పరీక్ష రాశారు. పరీక్ష కేంద్రం వద్ద ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ బందోబస్తు చేశారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీటి వసతి,వైద్య సదుపాయం కల్పించారు.

# ట్రాఫిక్ నిబంధనలను అనుసరిస్తూ వాహనాలు నడపాలి

- అరైవ్ అలైవ్ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు




**మధిర ప్రజా జ్యోతి:** ప్రతి ఒక్కరూ మోటార్ వాహనాల చట్టం నిబంధనలను అనుసరిస్తూ వాహనాలను నడపాలని పట్టణ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ ప్రకాష్ రావు కోరారు. బుధవారం పట్టణంలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ చర్యలపై నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా స్థానిక ఆర్ వి కాంప్లెక్స్ ప్రాంతంలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరిస్తూ వాహనాల చట్టం ను అనుసరిస్తూ వాహనాలను నడపాలని కోరారు. రహదారిపై వాహనాలను నడిపేటప్పుడు ప్రతి ఒక్కరూ నిబంధనలను పాటించాలని సురక్షితమైన రీతిలో వాహనాలను నడపడం ద్వారా తమతో పాటు ఇతరుల ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు. అభద్రత తో నిర్లక్ష్యంగా వాహనాలను నడిపి ప్రమాదాలకు కారణం కారాదని ఆయన కోరారు. అలాగే మోటార్ వాహనాల చట్టం నిబంధనల మేరకు లైసెన్సు కలిగిన వ్యక్తులకు మాత్రమే వాహనాలను ఇవ్వాలని అలాగే ప్రతి వాహనానికి సంబంధించి ఇన్సూరెన్స్ తో పాటు అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని ఆయన సూచించారు. నిబంధనలను అతిక్రమించి ప్రమాదాలకు కారణమయ్యే వారిపై చట్టపరిధిలో ప్రస్తుతం కఠినమైన కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రత్యేకించి యువత తప్పనిసరిగా లైసెన్సును కలిగి ఉండడంతో పాటు పరిమితమైన వేగంతో మోటార్ వాహనాలను నడపాలని కోరారు. రాష్ట్రంలో జరుగుతున్న అనేక ప్రమాదాలకు ప్రత్యక్షంగా పరోక్షంగా నిర్లక్ష్యపు పద్ధతిలో అతివేగంగా వాహనాల నడపడమే కారణమని అన్నారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా పోలీస్ శాఖ జిల్లాలో ప్రమాదాల నివారణపై దృష్టి సారించిందని, అన్ని వర్గాల ప్రజలు తమవంతు భాధ్యతగా రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిలు కొండ ,సుధాకర్, హోంగార్డు మధు తదితరులు పాల్గొన్నారు

# పెసర పంటను పరిశీలించిన వ్యవసాయ శాఖ అధికారులు



**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:**కూసుమంచి మండలంలోని కిష్టాపురం గ్రామంలో జాతీయ ఆహార భద్రత పథకం క్రింద సాగుచేసిన పెసర పంట పై క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పప్పు దినుసుల ప్రాముఖ్యతను రైతులకు వివరించారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య రైతులనుద్దేశించి మాట్లాడుతూ పెసర పంటకు సంబంధించిన చీడపీడల పై అవగాహన కల్పించారు. అనంతరం పెసర పంటను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిణి శ్రీమతి రామడుగు వాణి వ్యవసాయ విస్తరణ అధికారులు జానీ బాబా , వంశీకృష్ణ రైతులు పాల్గొన్నారు.

# గోపాలరావుపేటలో నేటి నుంచి తిరుకల్యాణమహోత్సవ వేడుకలు

- ఏర్పాట్లు చేసిన ఆలయ నిర్మాణ కమిటీ





**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలం, గోపాలరావుపేట గ్రామంలో ఉన్న శ్రీ సీతారామాంజ నేయ ( స ంతాన సీతారామ) దేవస్థానంలో ఈనెల 26 నుంచి శ్రీ వారి తిరుకల్యాణ మహోత్సవ వేడుకలను నిర్వహిస్తునట్లు ఆలయ నిర్మాణ కర్త, ఏఆర్ ఏఎస్ఐ ఇంటూరి శేఖర్ రావు తెలిపారు. ఈ మేరకు బుధవారం కూసుమంచిలోని ప్రెస్ క్లబ్ లో తెలిపారు. విశ్వావసునామ సంవత్సరం, పాల్గుణ మాసం, దశమి నుంచి ఏకాదశి పునర్వసు నక్షత్రం వరకు రెండు రోజుల పాటు ఈ ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 27న ఉదయం 10గంటలకు అర్చకులు రఘునాథచార్యులు, ముడుం బ శ్రీమన్నారాయణ చార్యులు చేత శ్రీవారి తిరు కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటామని తెలిపారు. అనంతరం మధ్యాహ్నం 12గంటల నుంచి అన్నదాన కార్యక్రమం ఉంటుందని, స్వామి వారి ఆశీర్వాద తీర్థప్రసాదాలు ఉంటాయని తెలిపారు. ఈ కల్యాణ మహోత్సవ వేడుకలకు భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు.

# జాతీయస్థాయి ఎడ్ల పందాలుకు ముస్తాబు అవుతున్న బనిగండ్లపాడు



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :**శ్రీ అంకమ్మ తల్లి శ్రీ అక్కమ్మ తల్లి పేరంటాల రామలింగేశ్వర స్వామి వార్ల తిరునాళ్ళ మహోత్సవ కార్యక్రమాలు 26,26,2026.గురువారం సాయంత్రం 6:00క.మంగళ తోరణం.రాత్రి 8 గంటలకి.అంకమ్మ సేవ దేవతల ఊరేగింపు27.2.2026. శుక్రవారం.ఉదయం 10 గంటలకు జల బిందెలు రాత్రి 8 గంటలకు.నడిగావు.కొలబానం 28,2.2026. ఉదయం 10 గంటలకు జల బిందెలు మధ్యాహ్నం 3 గంటలకు.లగుడు గొర్రె కార్యక్రమం. రాత్రి ఎన్ని గంటలకు పూల కత్తెర ఊరేగింపు 1.3.2026. సాయంత్రం నాలుగు గంటలకు బోనాలు ప్రభ ఊరేగింపు రాత్రి 7 గంటలకు సుడిమాను ఊరేగింపు జాతీయస్థాయి ఎద్దుల పందాలు బండలాగుడు పందెములు. తెలుగు రాష్ట్రాల స్థాయిలోని న్యూ కేటగిరి మొదటి బహుమతి 50,000. రెండవ బహుమతి 40,000 మూడవ బహుమతి 30000 నాలుగో బహుమతి 25000 ఐదో ఐదో బహుమతి20000 ఆరవ బహుమతి 17000. ఏడవ బహుమతి 15000 ఎనిమిదో బహుమతి 14400 తొమ్మిదో బహుమతి 13000 పదో బహుమతి 10,000 రెండు తెలుగు రాష్ట్రాల స్థాయిలో నాటు గొర్రె పొట్టేలు పందెములు మొదటి బహుమతి 15000.రెండో బహుమతి 12000.మూడో బహుమతి 10000 నాలుగో బహుమతి 8000 కోలాట ప్రదర్శన.డాన్స్ బేబీ డాన్స్ మొదలైన కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ ఒక ప్రకటనలో తెలియజేశారు.

# ప్రకృతి వ్యవసాయంపై రైతులకు అవగాహన సదస్సు

- మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి





**పాలేరు ఆర్.సి ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:** కూసుమంచి మండలంలోని పాలేరు గ్రామంలో రైతులకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు సతీష్ గారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల భూసారం పెరుగుతుందని, నేల ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలియజేశారు. కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ చైతన్య మాట్లా డుతూ ప్రకృతి వ్యవసాయం పై ప్రతి ఒక్కరూ అవగాహన ఏర్పరచుకోవాలని, ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల నాణ్యమైన ఆహారం లభిస్తుందని, జీవన ఎరువులు వర్మీ కంపోస్ట్ గోమూత్రం పుల్లటి మజ్జిగ బ్రహ్మాస్త్రం ద్రవ జీవామృ తం నీమాస్త్రం, దశపర్ణిక వంటి ద్రావణాల తయారీ గురించి రైతులకు తెలియజేశారు. అనంతరం రైతులకు భూసార పరీక్ష విశ్లేషణ పత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి, వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక సాయిరాం మరియు రైతులు పాల్గొన్నారు.

# సర్పంచ్ తేళ్ళూరి స్రవంతిని సన్మానించిన కుటుంబ సభ్యులు





**ఖమ్మం వైరా ఫిబ్రవరి 25 ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కొనిజర్ల మండల పరిధిలోని కొండ వనమాల గ్రామ సర్పంచిగా ఇటీవల ఎన్నికైన తెల్లూరి స్రవంతిని బుధవారం సన్మానించారు. ఆమెను కుటుంబ సభ్యులు, బంధువులు వైరాలోని నందిగామ యలమంద స్వగృహంలో ఘనంగా శాలువాలతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. కొండవనమాల గ్రామాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసి మంచి పేరు తీసుకురావాలని బంధువులు సూచించారు. నీతివంతమైన పాలనందించి మరిన్ని ఉన్నత పదవులకు ఎదగాలని ఆశీర్వదించారు. విద్యావంతురాలైన తెల్లూరి స్రవంతి సర్పంచ్ గా ఎన్నిక కావటం గర్వంగా ఉందని బంధువుల ఆనందించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎలమంద అన్నమ్మ దంపతులు, పాస్టర్ తేళ్ళూరి ప్రసాద్, మేరీ రత్నకుమారి, వేల్పుల రాజారావు, భవాని,నందిగామ మనోహర్, నందిగామ కిరణ్ కుమార్, నందిగామ ప్రేమ్ కుమార్, దయామని, నాగలక్ష్మి, కళ్యాణి, కారుమంచి సుదర్శనం, విక్టోరియా, కారుమంచి నీలమ్మ, బాలమర్తి నగేష్,ధనలక్ష్మి, కోటా రమా, దోర్నాల బాబు విజయలక్ష్మి, తెళ్లూరి ఫిలిప్ తదితరులు పాల్గొన్నారు.